# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 02-04-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **వక్ఫ్ సవరణ బిల్లు 2025పై ఈరోజు లోక్‌సభలో చర్చ జరగనుంది.**
2. **పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**
3. **ఢిల్లీలో నిర్వహించే బీసీ ధర్నాలో తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఈరోజు పాల్గొంటారు.**
4. **ఆంధ్రప్రదేశ్‌లో మే నెల నుంచి కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.**
5. **యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.**

==========================

వక్ఫ్ సవరణ బిల్లు 2025పై ఈరోజు లోక్‌సభలో చర్చ జరగనుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో నిన్న ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, వక్ఫ్ సవరణ బిల్లు 2025 మీద లోక్ సభలో 8 గంటల పాటు చర్చ జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. బిల్లు గురించిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలియజేస్తూ,

వాయిస్ .. 30 సెకన్లు

ఇది ఇలా ఉండగా.. భారతీయ జనతా పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులందరూ ఈరోజు లోక్‌సభలో హాజరు కావాలని ఆ పార్టీ విప్ జారీ చేసింది. అలాగే తెలుగుదేశం పార్టీ కూడా తమ ఎంపీలకు విప్ జారీ చేసింది. కొన్ని సవరణలతో ఈ బిల్లుకు టిడిపి మద్దతు తెలుపుతుందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

---------------------------

పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలోని చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో నిన్న నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... రాష్ట్రంలోని అన్ని గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రజల ఆదాయాన్ని పెంచేందుకు

చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి తెలియజేస్తూ,

వాయిస్... 28 సెకన్లు

---

తెలంగాణలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా ఈరోజు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే అంశంపై జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర బీసీ మంత్రులు, పలువురు శాసనసభ సభ్యులు పాల్గొంటారు.

---

ఆంధ్రప్రదేశ్‌లో మే నెల నుంచి కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నిన్న ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, కొత్త రేషన్‌కార్డులో క్యూఆర్ కోడ్, ఇతర భద్రతా అంశాలు ఉంటాయని వెల్లడించారు. ఈ-కేవైసీ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలియజేస్తూ,

..వాయిస్ .. 20 సెకన్లు

---

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా దివాకర్ పల్లెలో రియలన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయో గ్యాస్-సీబీజీ ప్లాంట్‌కు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఈరోజు భూమి పూజ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ సంస్థ ప్రతినిధి అనంత అంబాని కూడా పాల్గొంటారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా 2.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అధికారులు తెలిపారు.

---

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో గచ్చిబౌలి భూముల అంశంపై నిన్న ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములనే స్వాధీనం చేసుకుంటున్నామన్నారు. ఈ అంశంపై ప్రతిపక్షాలు కావాలనే అసత్య ప్రచారం చేస్తున్నాయని తెలిపారు.

---

తూర్పు నావికా దళం ప్రధాన కార్యాలయమైన విశాఖపట్నంలో భారత్-అమెరికా దేశాల టైగర్ ట్రయంఫ్ త్రివిధ దళాల విన్యాసాలు నిన్నటి నుంచి ప్రారంభమయ్యాయి. ఈ విన్యాసాలలో హార్బర్ దశను ఈ నెల 7వ తేదీ వరకు నిర్వహించనున్నారు. అలాగే, 8 నుంచి 12 వ తేదీ వరకు సముద్ర దశ జరుగుతుంది. ఈ విన్యాసాలలో భారత నావికా దళానికి చెందిన నౌకలు జలశ్వ, ముంబై పాల్గొంటాయి. వీటితో పాటు భారత వైమానిక దళానికి చెందిన సి-130, ఎంఐ-17 హెలికాప్టర్లు విన్యాసాల్లో పాల్గొంటాయి. భారత సైన్యం నుంచి యాంత్రిక దళాలతో సహా పదాతిదళ బెటాలియన్ కూడా ఈ విన్యాసాలలో పాల్గొంటాయి. ఈ విన్యాసాలు అమెరికా-ఇండియా వ్యూహాత్మక సముద్ర ప్రయోజనాలతో పాటుగా ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని సూచిస్తాయి.

---

ప్రపంచ వినోద పరిశ్రమకు కేంద్రంగా మారేందుకు భారత్ సిద్ధమవుతోంది. వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ – వేవ్స్ మే 1 నుండి 4వ తేదీ వరకూ ముంబైలో జరగనుంది. ఇది మీడియా రంగానికి సంబంధించిన ఒక సదస్సుగా మాత్రమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంటెంట్ సృష్టికర్తలు, రూపకర్తలు ఎలా నిమగ్నమవుతారో తెలియజేయనుంది. ప్రపంచ వినోద వేదికల కోసం, కంటెంట్ సృష్టికర్తల వ్యవస్థ కోసం కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం అత్యంత ప్రాచుర్యం పొందుతోంది.

..ప్రోమో...

---------------------------

ఇండియన్ ప్రీమియర్ లీగ్–ఐపీఎల్‌లో భాగంగా బెంగళూరు వేదికగా ఈరోజు గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. కాగా నిన్న లక్నో వేదికగా పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో పంజాబ్ విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. ఆ తర్వాత 172 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ జట్టు 16.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 177 పరుగులు చేసి విజయం సాధించింది.

---------------------------

నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ఎం.వెంకటరావు పేర్కొంటూ...

..వాయిస్ .. 26 సెకన్లు

మరోవైపు తెలంగాణలోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

======================